**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 6 జనవరి, 2022.

## జాతీయ జెండా గౌరవాన్ని కాపాడండి

లౌకిక వాదానికి, మతసామరస్యానికి ప్రతీకగా, రాజ్యాంగానికి ప్రతినిధిగా ఉన్న జాతీయ జెండాను తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం, మతవిద్వేషాలు రెచ్చగొట్టడానికి బిజెపి, విహెచ్‌పి లు దుర్వినియోగం చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

గుంటూరులోని జిన్నా టవర్ మీద జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తామంటూ హిందూ ఐక్యవేదిక పేరుతో విహెచ్‌పి, బిజెపిలు మత ఉద్రిక్తతలు సృష్టించేందుకు పన్నుతున్న కుయుక్తులను ప్రభుత్వం అనుమతించరాదు. రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి తీసుకుని శాంతి, సామరస్యాలను కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. అన్ని రాజకీయ పార్టీలు మతసామరస్యాన్ని కాపాడేందుకు, బిజెపి కుతంత్రాలను అడ్డుకునేందుకు ముందుకు రావాలని, జాతీయ జెండా గౌరవాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

మన రాష్ట్రానికి బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం తీవ్ర హాని చేసింది. ప్రత్యేక హోదా ఇవ్వలేదు. విభజన హామీలు అమలు జరపకుండా, రాజధానికి నిధులు ఇవ్వకుండా ద్రోహం చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉన్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించడానికి సిద్ధపడింది. చీప్ లిక్కర్ పై సోము వీర్రాజు ప్రకటన ప్రజల ఛీత్కారానికి గురైంది. తమ వైఫల్యాలను కప్పెట్టుకొని, ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడానికి ఉద్దేశపూర్వకంగానే బిజెపి జిన్నా టవర్‌ను వివాదాస్పదం చేస్తున్నది.

ప్రజలు, ప్రజాతంత్ర, లౌకిక వాదులు, రాజకీయ పార్టీలు, సంస్థలు, మేధావులు మత సామరస్యాన్ని కాపాడేందుకు, విహెచ్‌పి, బిజెపి కుట్రలను అడ్డుకునేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి